గుంటూరు ● మంగళవారం 13 డిసెంబర్ 2016

## జాతీయ స్థాయి సదస్సులో విజ్ఞాన్ ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసబాబు

**గుంటూరు(విద్య):** జాతీయ స్థాయి సదస్సులో విజ్ఞాన్ ఫార్మసీ విద్యార్థులు ప్రతిభ చూపారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు తెలిపారు. మంగళగిరిలో కేంద్రప్రభుత్వ శాస్త్రసాంకేతిక విభాగం ఆధ్వర్యంలో ఫార్మసీ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన సదస్సులో తమ విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. క్విజ్‌లో కె.చంద్రలేఖ, యు.నవీన, ఎస్.విద్యశ్రీ, సయ్యద్‌రహ్మాతుల్లా ప్రథమ బహుమతి సాధించారని పేర్కొన్నారు. పోస్టర్ ప్రజంటేషన్‌లో కె.అపూర్వ, ఎం. తన్మయినాగసాయి, డి.శ్రీకాంత్, మహ్మద్ షాజియాసుల్తానా, కె.సుప్రియ, పి.హరిప్రియ పలు విభాగాల్లో సత్తాచాటి ఉత్తమ పోస్టర్ ప్రజంటర్లుగా ఎంపికయ్యారని వెల్లడించారు. కళాశాల అధ్యాపకుడు ఎస్.వరప్రసాద్ 'ఎఫెక్ట్ ఆఫ్ అమెనాసెటైనా (ఓట్స్) ఆన్ రీ ప్రొడక్టి టాక్సీసిటీ ఇన్‌మేల్ రాట్స్' అనే అంశంపై ఇచ్చిన పేపర్ ప్రజంటేషన్‌కు ప్రథమ బహుమతి వచ్చినట్లు వివరించారు. విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యక్ష, ఉపాధ్యక్షులు డాక్టర్ లావు రత్తయ్య, శ్రీకృష్ణదేవరాయలు అభినందించారు.

ANDHRA JYOTHI
13-12-2016

## విజ్ఞాన్ ఫార్మశీ విద్యార్థుల ప్రతిభ



విజేతలతో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు

**వడ్లమూడి (పొన్నూరు):** కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం ఇటీవల ఏర్పాటు చేసిన జాతీయస్థాయి సదస్సులో భాగంగా ఫార్మశీ విద్యార్థులకు పోటీలు నిర్వహించింది. ఈ సందర్భంలో వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయం విద్యార్థులు పలు బహుమతులు సాధించారని విజ్ఞాన్ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. శ్రీనివాసబాబు సోమవారం వెల్లడించారు. క్విజ్ పోటీల్లో కె. చంద్రలేఖ, ఎమ్. నవీన, ఎస్. విద్యశ్రీ, సయ్యద్ రహంతుల్లా ప్రథమ బహుమతి సాధించారన్నారు. పోస్టర్ ప్రజెంటేషన్‌లో కె. అపురూప, ఎం. తన్మయి నాగసాయి, డి. శ్రీకాంత్, మొహ్మద్ షాజియాసుల్తానా, కె. సుప్రియ, పి. హరిప్రియ పలు విభాగాల్లో సత్తాచాటి ఉత్తమ పోస్టర్ ప్రజంటర్లుగా ఎంపికయ్యారని తెలిపారు. తమ కళాశాల అధ్యాపకుడు ఎస్. వరప్రసాద్ ఎఫెక్ట్ ఆఫ్ అమెనాసెటైనా ఆన్ రీప్రొడక్టివిటీ టాక్సిసిటి ఇన్ మేల్ రాట్స్ అనే అంశంపై ఇచ్చిన పేపర్ ప్రజెంటేషన్‌కు ప్రథమ బహుమతి లభించిందన్నారు. ప్రతిభ చాటిన వారిని విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యక్షుడు డాక్టర్ లావు రత్తయ్య, ఉపాధ్యక్షుడు లావు శ్రీకృష్ణదేవరాయలు తదితరులు అభినందించారు.

EENADU
13/12/2016

13/12/2016

Principal
Vignan Pharmacy College
VADLAMUDI GUNTUR (Dt)-522 2..